

కురవి: వెండి హారతిని పూజారికి అందజేస్తున్న భక్తులు

వీరభద్రుడికి వెండి హారతి బహూకరణ

కురవి, అక్టోబర్ 7: మండల కేంద్రంలోని భద్రకాళీ సమేత వీరభద్రస్వామికి మహబూబాబాద్ పట్టణానికి చెందిన గోన శ్యామ్‌రావు సునీత దంపతులు వారి కొడుకు సాకేత్‌రావు జ్ఞాపకార్థం 15.500 గ్రాముల వెండి హారతి, గంటను సోమవారం ఆలయపూజారి శ్రీనివాస్ ద్వారా అందజేశారు. ఆనవాయితీ ప్రకారం దాత కుటుంబసభ్యులకు స్వామివారి ప్రత్యేక దర్శనం, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు ఎర్రబెల్లి శ్రీనివాసరావు, మాధవి, వినోద, గుమ్మడి తిలక్, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న జీపీ కార్మికులు

జీపీ సిబ్బందికి వేతనాలు విడుదల చేయాలి

మహబూబాబాద్ రూరల్ : గ్రామ పంచాయతీల్లో విధులు నిర్వర్తిస్తున్న కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే అందించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట కార్మికులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరంతరం గ్రామాల్లో పారిశుధ్య పనులు చేస్తున్న జీపీ కార్మికులకు పండుగ పూట కూడా వేతనాలు అందించకుండా ప్రభుత్వం ఇబ్బందిపెడుతున్నదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని జిల్లాలకు వేతనాలు విడుదల చేసి, మరికొన్ని జిల్లాలకు పెండింగ్‌లో పెట్టిందన్నారు. కార్యక్రమంలో సుధాకర్, మొయినుద్దీన్, ఎల్లయ్య, ఉపేంద్రాచారి, చంద్రకళ, జానీ పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన పాలక వర్గం సభ్యులు

రైతు సమస్యల పరిష్కారానికి కృషి

మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి

కేసముద్రం, అక్టోబర్ 7: మార్కెట్‌లో రైతు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి అన్నారు. సోమవారం మార్కెట్ చైర్మన్‌తో పాటు మరో 15మంది డైరెక్టర్లుగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతుల పంట ఉత్పత్తులకు గరిష్ఠ ధర వచ్చేలా ప్రయత్నం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి అమరలింగేశ్వరరావు, వైస్ చైర్మన్ పెద్దబోయిన అయిలయ్య, డైరెక్టర్లు కాకి విజయ, ఓలం రమేశ్, చిదురాల వసంతరావు, సంకపల్లి నారాయణరెడ్డి, చింతకుంట్ల యాదగిరి, ఆయూబ్‌ఖాన్, గోపీ మధుసూదన్, ఆవుల శ్రీనివాస్, గడ్డం వెంకట్‌రెడ్డి, కొట్టం రాము, గుగులోత్ వీరన్న, దీకొండ వెంకన్న బాధ్యతలు స్వీకరించారు. మార్కెట్ పాలకవర్గాన్ని మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు, గుగులోత్ దస్రూనాయక్, బండారు వెంకన్న, రావుల మురళి, తేరాల వీరభద్రం, బండారు దయాకర్, పోలిపాక నాగరాజు, వేముల శ్రీనివాస్‌రెడ్డి, భట్టు శ్రీనివాస్, తోకల శ్రీనివాస్‌రెడ్డి, ఓలం కృష్ణమూర్తి సన్మానించారు.

ఆగని ఇసుక దందా

- యథేచ్ఛగా అక్రమ రవాణా
- అడ్డుకున్న వారిని బెదిరిస్తున్న మాఫియా
- అతివేగంగా ట్రాక్టర్లు నడుపుతున్న మైనర్లు
- పోలీసులకు జయపురం గ్రామస్తుల ఫిర్యాదు

నర్సింహులపేట, అక్టోబర్ 7 : మండలంలో ఇసుక అక్రమ రవాణాకు అడ్డూ అదుపులేకుండా పోతున్నది. పట్టించుకునేవారు లేకపోవడంతో అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. అడ్డుకున్న వారిని చంపేస్తామంటూ బెదిరిస్తూ అక్రమ దందా కొనసాగిస్తున్నారు. నర్సింహులపేట మండలం కౌసల్యదేవిపల్లి, రామన్నగూడెం, జయపురం గ్రామాల్లో ఆకేరువాగు నుంచి ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతున్నది. జయపురం గ్రామంలో రాత్రి వేళల్లో మైనర్లు ట్రాక్టర్ల ద్వారా ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారు. అతివేగంగా ట్రాక్టర్లను నడుపుతూ స్థానికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. అక్రమ దందాను అడ్డుకుంటున్న గ్రామస్తులను చంపేస్తామంటూ బెదిరిస్తూ దురుసుగా ప్రవర్తిస్తున్నారు. అయినా సంబంధిత శాఖ అధికారుల పట్టింపులేకపోవడంతో ఇసుక దందా మూడు పువ్వులు.. ఆరు కాయలుగా వర్ధిల్లుతున్నదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. కాగా, జయపురం గ్రామంలోని ఆకేరువాగు నుంచి రాత్రి వేళల్లో కొందరు మైనర్లు ట్రాక్టర్ల ద్వారా ఇసుక అక్రమ రవాణా చేయడంతోపాటు బండ్లు స్పీడ్‌గా నడుపుతున్నారని, అడ్డుకున్న వారిని ట్రాక్టర్‌తో తొక్కి చంపేస్తామని బెదిరస్తున్నారని, తమనకు ప్రాణభయం ఉందని గ్రామస్తులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై తహసీల్దార్ నాగరాజు మాట్లాడుతూ.. రాత్రి వేళల్లో ఇసుక రవాణాపై నిఘా ఏర్పాటు చేశామని, వాగుల్లోకి ఇసుక ట్రాక్టర్లు వెళ్లకుండా గుంతలు తీస్తామన్నారు.

జయపురం వాగు నుంచి రాత్రివేళ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్

కౌసల్యదేవిపల్లి వద్ద ఎక్స్‌కవేటర్‌తో ట్రెంచ్ తీస్తున్న సిబ్బంది

డ్వాక్రా మహిళలకు చీరెల పంపిణీ

గార్ల, అక్టోబర్ 7: మండలంలోని డ్వాక్రా మహిళలకు బతుకమ్మ చీరెలను సోమవారం ఎంపీడీవో మంగమ్మ పంపిణీ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని మేజర్ గ్రామ పంచాయతీలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. మండలంలో 20 గ్రామ పంచాయతీలకు 5,752 చీరెలు వచ్చినట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ మహిళలకు త్వరలోనే చీరెలు పంపిణీ చేస్తామన్నారు. కేవలం స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్న మహిళలకు మాత్రమే చీరెలను పంపిణీ చేసేలా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. చీరెలు రాని మహిళలు ఆందోళన చెందాల్సిన పని లేదని, త్వరలోనే అందరికీ అందుతాయన్నారు. కార్యక్రమంలో డీటీ జర్పుల సుధాకర్, ఏపీఎం నరేందర్‌కుమార్, ఎస్సై జీనత్‌కుమార్, ఆర్ఐ రామకృష్ణ, కార్యదర్శి కిషన్‌నాయక్, సీసీ లక్పతి, వీవోఏలు కల్పన, సరోజిని, చంద్రకళ, రమాశోభ పాల్గొన్నారు.

గార్ల: చీరెలు పంపిణీ చెస్తున్న ఎంపీడీవో మంగమ్మ



గంగారంలో బతుకమ్మ చీరెలు అందిస్తున్న జీపీ కార్యదర్శి

గంగారంలో..

గంగారం, అక్టోబర్ 7: ఆడబిడ్డలకు బతుకమ్మ కానుకగా రాష్ట్ర ప్రభుత్వం చీరెలను అందిస్తున్నదని ఎంపీడీవో అప్పారావు అన్నారు. సోమవారం మండలంలోని తిర్మగలండి జీపీలోని ఎంపీడీవో, కోమట్లగూడెంలో కార్యదర్శి హితేశ్వర్, మడగూడలో కార్యదర్శి రామారావు, పూనుగొండ్లలో కార్యదర్శి సుధాకర్ మహిళలకు బతుకమ్మ చీరెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ సిబ్బంది శ్రీరాములు, కన్నయ్య, సతీశ్ పాల్గొన్నారు.

ప్రపంచ శాంతి కోసం కృషి చేయాలి

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 7 : ప్రపంచ శాంతి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వామపక్ష నేతలు బీ అజయ్ సారథి, సమ్మెల రాజమౌళి, లింగ్యానాయక్ అన్నారు. పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడికి నిరసనగా సోమవారం పట్టణంలో వామపక్షాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడిని వెంటనే నిలిపివేయాలన్నారు. దాడుల్లో లక్షలాది మంది చిన్నారులు, మహిళలు, విద్యార్థులు మృతిచెందినట్లు తెలిపారు. ఒక దేశంపై మరో దేశం దాడి చేసే సంస్కృతిని వెంటనే మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యం, శ్రీధర్, వెంకన్న, కోటేశ్, జబ్బార్, దాసు రమేశ్ పాల్గొన్నారు.

పట్టణంలో ధర్నా నిర్వహిస్తున్న వామపక్షాల నాయకులు

ప్రజావాణి వినతులను పరిష్కరించాలి

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 7 : ప్రజావాణిలో ప్రజల నుంచి వినతులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో ప్రజల నుంచి నేరుగా ఆయన వినతులను స్వీకరించి మాట్లాడారు. జిల్లాలో వివిధ శాఖలకు 74 వినతలు వచ్చాయని, శాఖల వారీగా వాటిని విభజించి త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు డేవిడ్, లెనిన్ వత్సల్ టోప్పో, అధికారులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న దివ్యాంగులు

ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 7 : కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు గునికంటి రాజన్న అన్నారు. సోమవారం మండలంలోని కంబాలపల్లిలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తామన్న ప్రభుత్వ హామీ అటకెక్కిందని, మహాలక్ష్మీ పథకం అడ్రస్ లేకుండా పోయిందన్నారు. కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులకు భరోసా ఉత్తదేనన్నారు. ఈ కార్యక్రమంలో కుర్ర మహేశ్, దుడ్డెల రామ్మూర్తి, రవీందర్, వెంకన్న, ఎర్రయ్య, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

నేడు మెగా జాబ్ మేళా

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 7 : జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని ఏబీ ఫంక్షన్ హాల్‌లో నేడు మెగా జాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్లు ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రూమింగ్ ఎక్స్‌లెన్స్ సహకారంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో 40 కంపెనీలకు పైగా పాల్గొంటాయని, పది, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, బీటెక్ వంటి విద్యార్హతలున్న వారు ముందస్తుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. అభ్యర్థులు బయోడేటాతోపాటు అర్హతకు సంబంధించిన జిరాక్స్ ప్రతులతో హాజరు కావాలన్నారు. ఈ చక్కటి అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ కోరారు.

డీఎస్సీ అభ్యర్థుల తరలింపునకు ఏర్పాట్లు

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 7 : హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో ఈ నెల 9న నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయ అభ్యర్థులకు సీఎం రేవంత్‌రెడ్డి నియామక పత్రాలు అందించనున్నారు. వారి తరలింపు కోసం ఏర్పాట్లు చేయాలని కలెక్టర్‌అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో 376 మంది నూతన ఉపాధ్యాయులకు ఈ నెల 9న నియామక పత్రాలను అందజేస్తారని, వారు ఒక రోజు ముందుగానే జిల్లా హెడ్ క్వార్టర్‌కు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. అభ్యర్థులను హైదరాబాద్‌కు తరలించేందుకు 8 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశామని, ప్రతి బస్సులో పోలీస్, రెవెన్యూ, మెడికల్ సిబ్బంది ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా నుంచి వెళ్లే బస్సులకు ట్రాకింగ్ ప్రక్రియను చూసుకొనే బాధ్యత జిల్లా మేనేజర్‌ది అన్నారు. కార్యక్రమంలో ఏఎస్పీ చెన్నయ్య, జిల్లా అధికారులు నర్మద, మురళీధర్, సైదానాయక్ పాల్గొన్నారు.

పాము కాటుతో బాలుడి మృతి

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 7 : మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో సోమవారం పాము కాటుతో బాలుడు మృతి చెందాడు. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణ కేంద్రంలోని పత్తిపాకకు చెందిన కొంగర కుమార్, రేఖల కుమారుడు రిషి (14) పట్టణంలో 9వ తరగతి చదువుతున్నాడు. ఆదివారం రాత్రి ఇంట్లోని మంచంపైన పడుకున్న బాలుడిని పాము కాటు వేసింది. వెంటనే గమనించి చికిత్స కోసం స్థానిక ఏరియా హాస్పిటల్‌కు తరలించగా, చికిత్స పొందతూ సోమవారం మృతి చెందాడు.

సత్తయ్య ఆశయ సాధనకు కృషి

కురవి, అక్టోబర్ 7 : బలపాల గ్రామానికి చెందిన సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నెల్లూరు నాగేశ్వరరావు తండ్రి సీనియర్ నాయకుడు నెల్లూరు సత్తయ్య(77) సోమవారం ఉదయం మృతిచెందారు. విషయం తెలుసుకున్న సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి సత్తయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సత్తయ్య కుమారుడు నాగేశ్వర్‌రావు, కుమార్తె బలపాల తాజామాజీ సర్పంచ్ ప్రమీలారమేశ్ ఉన్నారు. సీపీఐ కురవి మండల కార్యదర్శి కరణం రాజన్న, ముండ్ల రమేశ్, బుర్ర సమ్మయ్య, వీరగోని రవి, కొమరయ్య సత్తయ్య మృతదేహం వద్ద నివాళులర్పించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

కేసముద్రం : రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలైన ఘటన మండలంలోని ఉప్పరపల్లిలో సోమవారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. కేసముద్రం విలేజ్ గ్రామానికి చెందిన సంజీవ బైక్‌పై గూడూరు నుంచి కేసముద్రం వస్తున్నాడు. ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో బైక్ అదుపుతప్పి కిందపడగా తలకు గాయాలయ్యాయి. చికిత్స కోసం 108 వాహనంలో ఏరియా వైద్యశాలకు తరలించారు. పరిస్థితి విషమించడంతో వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించారు.

అమ్మాపురంలో కంటి వైద్య శిబిరం

తొర్రూరు, అక్టోబర్ 7 : లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు ఆధ్వర్యంలో మండలంలోని అమ్మాపురం గ్రామంలో సోమవారం కంటి వైద్య శిబిరం నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడు నవీన్‌కుమార్ మాట్లాడుతూ.. కంటి వైద్య శిబిరంలో 35 మందిని పరీక్షించి, 25 మందికి క్యాటరాక్ట్ సర్జరీ అవసరమని నిర్ధారించినట్లు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో పీఆర్సీ డాక్టర్ ఆరుట్ల వేణుగోపాల్, డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్ ఫర్ హెల్త్ క్యాంప్, ఐ క్యాంప్ చైర్మన్ మన్నూరు కోటయ్య, పీఆర్‌వో విశ్వేశ్వర్‌రావు, ప్రధాన కార్యదర్శి రమేశ్, కోశాధికారి బోనగిరి శంకర్ పాల్గొన్నారు. మండలంలోని ఏ గ్రామంలోనైనా ఐ స్క్రీనింగ్ క్యాంపు కావాలంటే 9441602203, 995944550 నంబర్లలో సంప్రదించాలన్నారు.

హామీల జాప్యానికే హైడ్రా డ్రామా

- అనుమతులిచ్చిన అధికారులపై చర్యలు తీసుకోండి
- బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రావు

నెల్లికుదురు, అక్టోబర్ 7: హామీలను అమలు చేయకుండా కాలయాపన చేసేందుకే సీఎం రేవంత్‌రెడ్డి హైడ్రా పేరుతో డ్రామాలు చేస్తున్నాడని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎలమంచిలి వెంకటేశ్వర్‌రావు అన్నారు. బీజేపీ మండల అధ్యక్షుడు భవానీప్రసాద్ అధ్యక్షతన మండల కేంద్రంలో సోమవారం ఆయన మాట్లాడుతూ.. పేదలు ఇండ్లు నిర్మించుకోవడానికి అప్పుడు ప్రభుత్వ అధికారులే అనుమతులిచ్చి, ఇప్పుడు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా హైడ్రా పేరుతో పేదల ఇండ్లను కూల్చడం దారుణమన్నారు. ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మాణాలకు అనుమతులిచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉన్నత వర్గాలు, ప్రజాప్రతినిధులకు హైడ్రా వర్తించకపోవడంలో వివక్ష స్పష్టంగా కనిపిస్తున్నదన్నారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మణ్‌నాయక్, రాంబాబు, కస్తూరి శంకర్, ఐలయ్య, పాపారావు పాల్గొన్నారు.

పట్టణంలో చైన్ స్నాచింగ్

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 7 : పట్టణంలోని కృష్ణ కాలనీలో సోమవారం చైన్‌స్నాచింగ్ జరిగింది. టౌన్ సీఐ దేవేందర్ కథనం ప్రకారం.. పట్టణానికి చెందిన మహిళ మంగళంపల్లి సోమలక్ష్మి తన ఇంటి ఎదుట మనుమళ్లను ఆడిస్తున్నది. ఈ క్రమంలో బైక్‌పై వచ్చిన గుర్తు తెలియని వ్యక్తి ఆమె మెడలో ఉన్న మూడున్నర తులాల బంగారు పుస్తెల తాడు, తులం చైన్‌ను లాక్కొని వెళ్లాడు. సోమలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

అంధకారంలో చిన్నగూడూరు

చిన్నగూడూరు, అక్టోబర్ 7 : మండల కేంద్రంలో వీధిలైట్లు వెలుగక పలు కాలనీల్లో అంధకారం నెలకొన్నది. పండుగ పూట ఏ వీధికి వెళ్లినా చీకట్లే అలుముకోవడంలో స్థానికులు ఇబ్బందిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అన్ని వీధుల్లో వీధిలైట్లు ఏర్పాటు చేయాలని మండలకేంద్రం వాసులు కోరుతున్నారు. ఈ విషయమై ఎంపీడీవోను రామారావును వివరణ కోరగా రెండు రోజుల్లో అన్ని వీధుల్లో లైట్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు.

వీధిలైట్లు లేక చీకట్లు కమ్ముకున్న కాలనీలు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

HOUSE FOR SALE

★కాకతీయ యూనివర్సిటీ దగ్గర్లో, Reliance Smart Pointకి సమీపంలో నెలకు 25K Rents వచ్చే North East Facingలో గల G+1 ఇల్లు (221 Sq.yds) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 8639002604.
NTW-326343

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

పేదోళ్లకు గడ్డుకాలమే..

- మండుతున్న కూరగాయల రేట్లు
- పేదల కోసం ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేయాలి
- మాజీ మంత్రి సత్యవతిరాథోడ్

కురవి, అక్టోబర్7 : 'అమ్మబోతే అడవి.. కొనబోతే కొరివి' అనే చందంగా కూరగాయల రేట్లు మండుతున్నాయని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ అన్నారు. సోమవారం కురవి వీరభద్రస్వామి వారిని దర్శించుకున్న అనంతరం తిరుగు ప్రయాణంలో ఆమె కురవి వారాంతపు సంతను చూసి వాహనాన్ని ఆపి, బండి దిగి కూరగాయల బండి వద్దకు వెళ్లారు. తాజా కూరగాయలను కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఏ కూరగాయ కూడా కిలోకు రూ.80కి తక్కువ లేదని, ఇలాగైతే పేదల ప్రజలు బతికేదెలా అని ప్రశ్నించారు. గతంలో బీఆర్ఎస్ పాలనలో రేట్లు ఎక్కువగా ఉన్నప్పుడు రైతుకు బాధకలగకుండా రైతువద్ద ప్రభుత్వమే ఎక్కువ రేటుకు పంట ఉత్పత్తులను కొనుగోలు చేసి, పేదలకు సబ్సిడీపై తక్కువరేటుకు అందజేయాలన్నారు. కూరగాయల మార్కెట్‌లలో ప్రత్యేక సబ్సిడీ స్టాల్స్‌ను ఏర్పాటు చేసేందన్నారు. ఇప్పుడు కూరగాయలకు తోడు అల్లం, వెల్లుల్లి పాయలు, ఉల్లి ధరలు రోజురోజుకూ పెరుగుతున్నాయన్నారు. రేట్లు పెరగడంతో పేద ప్రజలు పడుతున్న కష్టాలను ప్రభుత్వం కనీసం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. రానున్న రోజుల్లో మరెన్ని కష్టాలు చూడాల్సి వస్తుందోనని సత్యవతిరాథోడ్ ఆందోళన వ్యక్తం చేశారు.

కురవి: కూరగాయలను కొనుగోలు చేస్తున్న సత్యవతి

ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలి

డోర్నకల్, అక్టోబర్ 7: ఉపాధ్యాయులు ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలని టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్షుడు అబ్దుల్‌అజీజ్ అన్నారు. సోమవారం డోర్నకల్ జడ్పీహెచ్ఎస్‌లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఎమ్మెల్సీ స్థానానికి సంబంధించి ఓటరు నమోదు షెడ్యూల్ విడుదలైందని, నవంబరు 6న కొత్త ఓటరు ప్రక్రియ, 23న జాబితా ప్రకటించనున్నట్లు తెలిపారు. డిసెంబర్ 9న అభ్యంతరాల స్వీకరణ, డిసెంబర్ 30న పూర్తి జాబితా విడుదలవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి శివప్రసాద్, మరిపెడ, గార్ల ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జిలు కాసు మారెడ్డి, దేవేందర్‌రెడ్డి, రాములు, సాహెబ్ అలీ, సోమనబోయిన శ్రీను, మాధవ రావు, వెంకన్న, రామకృష్ణ, అమీన్, సీతారాములు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న యూటీఎఫ్ మండల అధ్యక్షుడు అజీజ్

కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 7 : ఏకలవ్య మోడల్ స్కూల్‌లో విధులు నిర్వర్తిస్తున్న నాన్ టీచింగ్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఏకలవ్య మోడల్ స్కూల్ రెసిడెన్షియల్ రాష్ట్ర అధ్యక్షుడు గుమ్మడి నరేశ్ అన్నారు. సోమవారం పట్టణంలోని కిరాణా వర్తక సంఘంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏకలవ్య మోడల్ స్కూల్‌లో పనిచేస్తున్న వారికి సంవత్సరానికి 48సెలవులను మంజూరు చేయాలని, ఏటా పే స్కేల్‌ను పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆరోగ్య భద్రతాకార్డులు, మహిళలకు ప్రసూతి సెలవులను మంజూరు చేయాలన్నారు. అనంతరం ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ రాష్ట్ర అధ్యక్షుడిగా జీ నరేశ్, జనరల్ సెక్రటరీగా బీ సిరిశ్, కోశాధికారిగా రమేశ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకుని వారికి అభినందనలు తెలిపారు.



నరేశ్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మంత్రి సీతక్క

నరేశ్‌రెడ్డి కుటుంబానికి పరామర్శ

మరిపెడ/కొత్తగూడ, అక్టోబర్ 7 : మండలంలోని పురుషోత్తమాయగూడెం గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు నూకల నరేశ్‌రెడ్డి గుండెపోటుతో 4 రోజుల క్రితం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మంత్రి సీతక్క సోమవారం పురుషోత్తమాయగూడెంలో నరేశ్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. మంత్రి వెంట స్థానిక నాయకులు జీ అంబరీష, మెంచు అశోక్, మురళీధర్‌రెడ్డి, రాంలాల్, రాము పాల్గొన్నారు. అలాగే కొత్తగూడ మండలంలోని గోపాలపురం గ్రామానికి చెందిన తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు ఉపేందర్ తల్లి వట్టం సమ్మక్క ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. సోమవారం మంత్రి సీతక్క సమక్క చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

జాతీయ స్థాయిలో విద్యార్థుల ప్రతిభ

కేసముద్రం, అక్టోబర్ 7: మండలంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు జాతీయ స్థాయి ఫైబాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచినట్లు కరస్పాండెంట్ చిర్ర యాకాంతంగౌడ్ తెలిపారు. ఈ నెల 4 నుంచి 6 వరకు హనుమకొండలో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో బాలుర విభాగంలో ఆదర్శ్, అయ్యప్ప, యశ్వంత్, అజయ్ ప్రథమ స్థానం, బాలికల విభాగంలో మంజుల, ఐశ్వర్య, సిందు, రాజేశ్వరి తృతీయ స్థానం సాధించినట్లు తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సోమవారం పాఠశాలలో ప్రిన్సిపాల్ చిర్ర నరేశ్, పీఈటీ లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు సురేందర్‌రెడ్డి, వాసు అభినందించారు.

క్రీడాకారులను అభినందిస్తున్న కరస్పాండెంట్ యాకాంతంగౌడ్